
# భావన

సాగర్

**ఉ**దయిస్తున్న సూర్యుని అందాన్ని వీక్షిస్తున్న నేను గల గలమనే గాజుల శబ్దానికి వెనక్కి తిరిగాను.

అక్కడ–పక్కింటి రిజ్వానా క్రింది పెదవిని పైపంటితో నొక్కుతూ.

నా గుండె ఝల్లుమంది ఎప్పటి లాగే – ఆమె పొంగే ఎదని చూసి.




''అబ్బ! ఏం తెలీనట్టు మాట్లాడకండి.. నా నోటి తో చెప్పించాలనేగా మీ ప్రయత్నం'' అంది ఆమె.

నేను ఆమె చెప్పేది వినడం లేదు. రబ్బరు బంతుల్లా జాకెట్లో నుండి గుండ్రంగా సవాల్ చేస్తున్న స్తనాల్ని దోచుకుందామన్నట్టుగా చూడసాగాను.

ఆమె అది గమనించి ఒళ్ళు విరుచుకుంది చేతులు పైకెత్తి.

''**హా**లో! మీ ఆవిడ ఇంకా వూరి నుంచి వచ్చినట్టు లేదు. అంటే ఈ రోజు కూడా మీరు పస్తేనన్నమాట'' అంది ఆమె హస్కీగా తన జ్యూసీ పెదవుల్ని కదిలిస్తూ.

''పస్తా? అదేంలేదే! రోజా మా అమ్మ వండి పెడుతుందిగా!?'' అన్నాను ఆమె మాటల్లోని శృంగారాన్ని గుర్తించనట్టుగా.

ఆ విరుపుకి పైట రెండు కొండరాళ్ళ మధ్య చిక్కుకున్న జలపాతంలా రెపరెపలాడి మధ్యలో ఒదిగిపోయింది బుద్ధిగా.

జాకెట్టు అంచుల వెంబడి పొంగిన స్తనాలు ఆర్టిస్టు గీసిన పక్షి రెక్కల్లా తోచాయి నాకు.

''ఏయ్! ఎక్కడ చూస్తున్నావ్ నువ్వు?'' చిటికేస్తూ అడిగింది ఆమె.

అప్పుడప్పుడు ఏకవచనం, అప్పుడప్పుడు బహువచనం వాడడం ఆమెకు అలవాటనుకుంటాను.

''ఆ... అహ... నేనేం చూడ్లేదు'' తడబడ్డాను నేను.

'ఊరికే చూస్తే ఏం లాభం?' అందామె కొంటెగా.

''ఏం చెయ్యాలన్నా అవతలి వారి పర్మిషన్ కావాలిగా!'' అన్నాను ధైర్యం పుంజుకుంటూ.

''పర్మిషన్ ఇస్తున్నామని ఆడవాళ్ళు చెప్పరు. అర్థం చేసుకోవాలి మరి.''

''అయితే నాకర్థమైంది.''

''అర్థమైతే ఆలస్యమెందుకు?''

''మీ ఆయన...'' అర్థోక్తిలో ఆగాను.

''ఆయన లేనందుకేగా ఆహ్వానం.''

''అయితే.. ఎప్పుడు? ఎక్కడ?'' నాలో ఆతృత పెరిగింది.

''రాత్రి పదకొండు గంటలకి... చుట్టుప్రక్కల వాటాల్లోని వారు నిద్రపోయాక వచ్చెయ్యండి... గడియ తీసి వుంచుతాను.''

''అలాగే!'' అన్నాను నేను.

అప్పుడప్పుడు చూపుల బాణాలు విసురుకోవడం మాకలవాటైనా ఇంత త్వరగా ఇలా అవకాశం లభిస్తుందని నేను కలలోనైనా ఊహించలేదు.

మా ఆవిడ పుట్టింటికెళ్ళి ఆర్నెల్లయింది. డెలివరీకి ముందు ఇచ్చిన మాటను కావాలనే నేను నిలబెట్టుకోలేదు.

ఇచ్చిన మాట - డెలివరీ కాగానే వస్తానని.

మాట నిలబెట్టుకోకపోవడానికి కారణం మా మావగారే.

పెళ్ళికి కట్నంగా ముప్పయి వేలు ప్లస్ స్కూటరు ఇస్తానన్నారు. కట్నం ముప్పయి వేలు ఇచ్చారు గాని స్కూటర్ ఎగ్గొట్టారు.

సరిగ్గా పెళ్ళికి వారం ముందు నా బామ్మర్ది లారీ కింద పడి కాలు విరగ్గొట్టుకున్నాడని, కాబట్టి నా స్కూటర్ డబ్బులు హాస్పిటల్ ఖర్చులకు వాడాల్సి వచ్చిందని, ఆర్నెల్ల తర్వాత స్కూటర్ తీసిస్తామని మా మామ కాళ్ళావేళ్ళా పడేసరికి జాలితో ఒప్పుకున్నాను.

ఆర్నెల్లలో ఇస్తామన్న వారు పెళ్ళయి ఒకటిన్నర సంవత్సరమైనా స్కూటర్ ఊసేలేదు. అదేమంటే ఆ పని మీదనే వాళ్ళ నాన్న అప్పుకోసం తిరుగుతున్నాడని పుట్టింటి వాళ్ళని వెనకేసుకొస్తుంది నా పెళ్ళాం.

నేను సమయంకోసం చూస్తున్నాను. గట్టి పట్టు పట్టే అవకాశం దొరికింది. డెలివరీ అయ్యిందని, బాబు పుట్టాడని టెలిగ్రాం వచ్చినా వెళ్ళలేదు. స్కూటర్ రెడీగా వుందని చెప్తేనే వస్తానని ఘాటుగా ఉత్తరం వ్రాసేశాను.

డెలివరీ అయినా కోడల్ని చూడడానికి వెళ్ళలేదని అమ్మ నొచ్చుకుంది. మా అమ్మ ఒక సత్తెకాలం మనిషి. ఈ కాలపు అత్తగార్ల కున్నంత తెలివి తేటల్లో సగం కూడా లేవు. స్కూటర్ పొందడం ఈ కాలపు అల్లుళ్ళ ప్రాథమిక హక్కు అంటే ఆమె అర్థం చేసుకోదు.

ఏదేమైనా నేను గట్టిగానే వున్నాను.

ఈలోగా నేనింత త్వరగా ఊహించని పాతికేళ్ళ పరువాల బొమ్మ రిజ్వానా ఆహ్వానం!

ఆ వ్యవహారాల్లో నాకంత అనుభవం లేకపోయినా అలవాటుపడిన ప్రాణం ఆ అనుభవానికి తహతహలాడి అడ్డదారి తొక్కడానికి సిద్ధపడింది.

అమ్మకి చెప్పి సినిమాకి బయలుదేరి వెళ్ళాను. ఫస్ట్ షో వదిలేసరికి పదయ్యింది.

సినిమా చూస్తున్నా నాకు రిజ్వానా ఎదపొంగులే గుర్తుకొచ్చాయి. కాస్సేపు అటూ ఇటూ తిరిగి పదకొండు గంటల ప్రాంతంలో రిజ్వానా ఇంటికెళ్ళాను.

నేవెళ్ళే సరికి ఆమె సోఫాలో కూర్చొని తలుపు వారగా వేసి సందులోంచి చూస్తూ వుంది.

నేను లోపలికి వెళ్ళగానే ఆమె ముఖం విచ్చుకుంది మందారపు పువ్వులా. ఆమె పైకిలేచి నన్ను రాసుకుంటూ వెళ్ళి గడియ వేసి వచ్చి బెడ్ రూమ్ వైపు దారి తీరింది ''రండి'' అంటూ.

ఆమె తెల్లటి మృదువైన పాము కుబుసంలాంటి ట్రాన్స్‌పరెంట్ నైటీ ధరించి వుంది. బెడ్ రూంలో తెల్లటి జీరోవాల్ట్ బల్బు వుంది. ఆ వెలుగులో ఆమె దోబూచులాడుతున్న దేవకన్యలా వుంది.

ఆమెను క్రింది నుంచి పైదాకా ఒకసారి పరిశీలించాను.

బ్రా వేయలేదని తెలుస్తోంది స్పష్టంగా.. ప్యాంటీ కూడా లేదని తెలుస్తోంది... అస్పష్టంగా.

ఆమె వెనకే అడుగేశాను వణుకుతూ (తన్మయత్వపు కదలిక అంటే బాగుంటుందేమో!)

ఆమె పరుపుపై పడుకుంది అందాలను ఆరబోస్తూ.

సందేహిస్తున్న నన్ను మీదకు లాక్కుంది కసిగా.

ఆమె పాలిండ్లు నా ఛాతీకి హత్తుకున్నాయి పూలబంతుల్లాగా. ఆమె జ్యూసీ పెదాలను నా పెదాలతో అందుకున్నాను. ఆమె కళ్ళు అరమోడ్పులయ్యాయి.

నా చేతి వేళ్ళు లాఘవంగా ఆమె నైటీని ఆమె ఒంటిమీది నుండి తొలగించాయి.

ఇప్పుడు పరుపుపై నిండుగా ఆమె నగ్నదేహం.

నేను ఆవేశంగా ఆమె లోనికి ఉత్తుంగ తరంగంలా దూసుకుపోబోయేంతలో తలుపు చప్పుడైంది. ఆ వెంటనే ''రిజ్వానా'' అంటూ ఆమె భర్త పిలుపు.

దిగ్గుమంటూ లేచింది రిజ్వానా. విసురుగా నన్ను నెట్టింది. క్రింద పడ్డాను నేను.

''మా ఆయన వొచ్చేశాడు. తొందరగా వెళ్ళు'' గాభరాగా అంది ఆమె నైటీ అందుకుంటూ.

నేను లేచి నిలబడ్డాను వణుకుతూ. (ఇది నిజమైన వణుకే)

రిజ్వానా నన్ను బరబరా దొడ్డి గుమ్మం దగ్గరికి లాక్కెళ్ళింది. బ్రతుకు జీవుడా అంటూ బయటపడ్డాను నేను.

ఇంటికొచ్చిన రెండు గంటల వరకు ఆ వణుకు తగ్గలేదు నాకు. ఆవేశం ఎప్పుడో చల్లారిపోయింది.

ఆ ఇంటికి దొడ్డి గుమ్మం వుంది కాబట్టి సరిపోయింది. లేకపోతే...? ఇన్నేళ్ళ నుండి ఈ లోకాలి టీలో క్షణక్షణం మెరుగులు దిద్దుకుంటూ వచ్చిన మంచితనం ఫెటిల్లున బ్రద్దలయ్యేది. క్షణికానందం శాశ్వత గౌరవాన్ని తుడిచిపెట్టేది. ఆ రాత్రంతా సరిగా నిద్రపట్ట లేదు నాకు.

కలత నిద్రతోనే ఆ రాత్రి గడిచిపోయింది.

## కారులేకుండా కదలను

***నే**ను బైటికి అడుగు పెట్టాలంటే కారు కంపల్సరీగా ఉండాలి. లేకుంటే నాకేం తోచదు. అంటోంది సొట్టబుగ్గల ప్రీతీజింటా. నేను ఎక్కడికి వెళ్లినా హెయిర్ బ్రష్ తప్పని సరిగా వెంట తీసుకుపోతా. కారు, గ్లేర్స్, బ్రష్ ఇవి లేకుండా నేనసలు కదలను అంటోంది. (జుట్టున్నమ్మ ఏ కొప్పు పెట్టినా అందమే. డబ్బుంటే ఏదైనా సాధ్యమే)*



మరుసటి రోజు ఆలస్యంగా నిద్ర లేచాను. డాబా మీది కెళ్ళాను బ్రష్ చేసుకుంటూ.

అక్కడ – రిజ్వానా బట్టలారేస్తూ వుంది.

ఆమె భర్త కూడా అక్కడే వున్నాడు పేపర్లో తల దూర్చి.

నేను రాత్రి తాలూకు భావలేమైనా ఆమెలో వున్నాయేమోనని కొంటెగా చూశానామె వైపు. ఆమె కనీసం కన్నెత్తి కూడా చూడలేదు నా వైపు. నా ఇగో దెబ్బతింది. ఉక్రోషం వచ్చింది.

గబుక్కున తిరిగి క్రిందికి వచ్చేశాను.

'ఛీ... ఛీ... ఇంక దేనిముఖం చూడకూడదు... పెద్ద పతివ్రత ఫోజులు' అంటూ మనస్సులో తిట్టుకున్నాను.

వెంటనే అరవింద గుర్తుకొచ్చింది. ఆమె నా భార్య.

'ఎలా వుందో?'

వెంటనే ఆమెను చూడాలనిపించింది నాకు.

ఆ వెంటనే మా మావగారు నాకు బాకీ వున్న స్కూటరు కూడా గుర్తొచ్చింది. నాకు కోపం ముంచుకొచ్చింది.

అమ్మకి చెప్పి బయల్దేరాను బ్యాగ్‌లో రెండు జతల బట్టలు సర్దుకుని.

నన్ను చూడగానే వరండాలో కూర్చొని బాబుకు పాలిస్తున్న అరవింద కళ్ళల్లో కాంతులు మెరిశాయి బంగారు పుష్పాలు మెరుపుల్ని వెదజల్లినట్టుగా. దానితోపాటు ఆమె సన్నని చిరునవ్వు.

ఎక్కడా కృత్రిమత్వం లేదు. అంతా సహజత్వమే సుగంధ వేరు సువాసనలా.

నేను నవ్వలేదు. సీరియస్‌గా చూపుల్ని తిప్పి బాబు వైపు చూశాను.

బాబు ఎర్రగా ఉన్నాడు కాశ్మీర్ ఆపిల్‌లా.

''బుల్లి బుల్లి కాళ్ళు.. బుల్లి బుల్లి చేతులు... బుల్లి బుల్లి కదలికలు..

ఒక బలమైన వాత్సల్యపూరిత కెరటం రివ్వున ఎగిరి తాకినట్టు నా మనస్సు చలించింది వాడు నా కొడుకన్న భావనతో.


తమాయించుకున్నాను.

నా సీరియస్‌నెస్ అర్థం చేసుకున్న అరవింద ఇస్తున్నపాలు ఆపి, జాకెట్ సర్దుకొని లేచి నిలబడింది. ఆమె ముఖం కారుమేఘం కమ్మిన చంద్రబింబంలా మ్లానమైంది.

విసురుగా ఇంట్లోకి నడిచాను నేను.

ఇంటల్లుడు రావడంతో ప్రతిచోటా చోటుచేసుకునే హడావిడే ఇక్కడా చోటు చేసుకుంది.

చీకటి పడింది. స్నానం చేసి ఇస్త్రీ పంచె లాల్చీ ధరించాను. శ్రీమతి ప్రక్కన చేరాను. ఇంకో వైపు బాబు ఆదమరచి నిద్రపోతున్నాడు.




నా చేతులు ఆమె జాకెట్ హుక్స్ మీద పడ్డాయి. ప్రాలిండ్ల సైజు పెరిగి వుండడంతో హుక్స్ రాక అవస్థపడుతున్న నాకు ఆమె సహకరించింది.

ఆ వెంటనే విశాలమైన పూర్ణ కుంభాలు బయట పడ్డాయి. నేను నా చేతులకు పూర్తి పని కల్పించబో

నేను సహజంగా
దుర్మార్గుడ్ని కాను...
కానీ ఏదో ప్రలోభం... ఈ
సోకాల్డ్ సొసైటీ ప్రభావం ...

యేంతలో బయట నుండి అత్తగారి పిలుపు వినిపించింది. ''అమ్మాయ్! టాబ్లెట్ వేసుకోవడం మర్చిపోయినట్టున్నావ్.. వేసుకో'' అని.

నేను ఉలిక్కిపడి నా ప్రయత్నం విరమించుకున్నాను.

ఆమె నన్ను విసురుగా తోసెయ్యలేదు రిజ్వానాలాగా. నాకూ భయం వెయ్యలేదు ఎందుకంటే ఆమె శయ్యాభాగం నాకే సొంతం గనుక. అరవింద నన్ను పారిపొమ్మనలేదు ఆమె నా భార్య కనుక.

ఆ రాత్రి నాలో వున్న పిశాచ ధోరణులు వులిక్కిపడి నిద్రలేచి ఎటో పారిపోయాయి.

తెల్లవారింది. ఆలస్యంగా నిద్రలేచాను. మనసంతా ఎందుకో చాలా ప్రశాంతంగా వుంది.. బహుశా రాత్రి నేను తీసుకున్న నిర్ణయాల వల్ల కావచ్చు. శ్రీమతి ఎప్పుడో నిద్రలేచి పనుల్లోకి దిగింది. పక్కనే బాబు నా గుండెల్లోకి ఒదిగి పడుకొని వున్నాడు. కొద్దిసేపు ఆ కొత్త అనుభవాన్ని ఆస్వాదిస్తూ అలాగే పడుకొని వుండిపోయాను.

ఆ రోజు ఆదివారం కావడంతో మామగారు, ఇంటర్ చదువుతున్న మరదలు కూడా ఇంట్లోనే ఉన్నారు.

కాస్సేపటి తర్వాత నేను లేచి టిఫిన్ ముగించుకుని వరండాలోకి వచ్చేసరికి మామగారు పేపరు చదువుతున్నారు.

నేను ఆయనకు దగ్గరగా కుర్చీ లాక్కుని కూర్చున్నాను.

''స్కూటర్‌ను ఒక వారంలోగా ఏర్పాటు చేస్తాను అల్లుడు గారూ! ఏమనుకోకండి'' అన్నాడాయన క్షమించమన్నట్టుగా చూస్తూ.

''నాకు స్కూటర్ వద్దండి'' అన్నాను నేను. ఆయనకు ఒక్క క్షణం నేనన్నది అర్థం కాలేదు.

''అంటే డబ్బిచ్చెయ్యమంటారా?'' అన్నాడాయన.

''వద్దు. నాకు అందమైన భార్యనిచ్చారు. ఆమె అంతకంటే అపురూపమైన కానుకగా బాబునిచ్చింది. నా కింతకంటే ఏం కావాలి? నేను సహజంగా దుర్మార్గుడ్ని కాను... కానీ ఏదో ప్రలోభం... ఈ సోకాల్డ్ సొసైటీ ప్రభావం ... నాలో ఆ గొంతెమ్మ కోర్కెకి కారణం. ఆ డబ్బుని మరదలి పెళ్ళికి ఉపయోగించండి. నా వంతు సహాయం కూడా చేస్తాను'' అన్నాను.

ఆయన కళ్ళలో సన్నటి నీటిపొర కదలాడింది కృతజ్ఞతా సూచకంగా.

అది చిన్న ఇల్లు కావడంతో నేను చెప్పిన మాటలు అందరికీ వినిపించాయి.

నేను అక్కడి నుండి లేచొస్తుంటే వంట గదిలో నుండి తొంగి చూస్తున్న మరదలు చిరునవ్వు నవ్వింది మెచ్చుకున్నట్టుగా. ప్రక్కనే ఉన్న అత్తగారి చూపులు ఆశీర్వచనాల్లా తోచాయి నాకు.

క్రింద కూర్చుని స్వెట్టర్ అల్లుతూ ఉన్న నా శ్రీమతి చేస్తున్న పని ఆపి పైకి లేవబోయింది రెట్టించిన గౌరవంతో.

నా మనస్సంతా అనిర్వచనీయమైన ఆనందం.

పైకి లేవబోతున్న ఆమెను భుజాలుపట్టి ఆపాను. నేను కూడా ఆమె ప్రక్కనే కూర్చుని ఆమె ఒళ్ళోకి తల వాల్చాను నెమ్మదిగా. ఆమె తన చేతిని నా జుట్టులోనికి జొనిపి ఆర్తిగా సవరించసాగింది.

నేను గట్టిగా కళ్ళు మూసుకున్నాను ఈ అనుభూతిని భద్రపరచుకోవాలన్న కోరికతో.

ఎప్పుడో ఒకసారి చిన్నప్పుడు నా కాలికి దెబ్బ తగిలితే కట్టుకట్టాక మా అమ్మ నన్ను ఇలాగే ఒళ్ళో పడుకోబెట్టుకొని జోకొట్టిన జ్ఞాపకం.

మళ్ళీ ఇప్పుడు అదే జ్ఞాపకం... అదే భావన... తల్లి ఒడిలో సేదతీరుతున్న భావన.